మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

31.8 పీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం..

- కోయిల్‌సాగర్‌వైపు కృష్ణమ్మ పరుగులు - ప్రాజెక్టునుండి ఆయకట్టుకు నీటి సరఫరా నిలిపివేత

దేవరకద్ర,సెప్టెంబరు 25 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో సోమవారం సాయం త్రం నాటికి నీటిమట్టం 31.8ఫీట్లకు చేరింది.దీంతో ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని కూడ సరఫరాను నిలిపి వేశారు.వర్షాలు కురవడం మళ్ళీప్రారంభం కావడంతో ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది.ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని 18 రోజుల క్రితమే దాటిపోయింది.దీంతో ప్రాజెక్టు వద్ద సంబందిత అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.ప్రాజెక్టులో కనుచూపుమేర నీరే కనిపిస్తుంది.చల్లని గాలి,చుట్టూ పర్వతాలు..నీటి అలలు...ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.ఇంకా ఒక ఫీటు మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్

మూడోసారి మన సర్కారే : మంత్రి నిరంజన్ రెడ్డి

ఖిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

ఖిల్లా ఘనపురం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో సోమవారం పలు అభివృద్ధి పనులకు మంత్రి నిరంజన్‌రెడ్డి శంకు స్థాపనలు చేశారు.వివరాలకు వెళ్తే ఆదివారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా షాపూర్ గ్రామ పంచాయతీ ఊరంచు తండాలో కార్యక్రమం నిర్వహించారు అనంతరం సోమవారం ఉదయం తాండపనులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తు చేశారు.అక్కడి నుండి రోడ్డు మీది తండా పల్లె ప్రకృతి వనం రోడ్డు కు శంకుస్థాపన చేశారు.అంగన్వాడి భవనం ప్రారంభించారు అనంతరం తిరుమ లాయిపల్లి కామ లొద్దిన్ పూర్ బిటిరోడ్డు ప్రారంభించరు ఆగరం వెంకటం పల్లి రెండుపడకల గదుల శంకుస్థాపన ఘనాపురం గంగపుత్ర సంగం కమ్యూనిటీ భవనం,సూరాయి పల్లి గ్రామాలలో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు తరువాత వనపర్తి భావితరాల భవిష్యత్భావి తరాల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నా ఏకైక ప్రభుత్వం కేసీఆర్‌ప్రభుత్వం అని పల్లెలుఅభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందుతుంది అని సాగునీరు,తాగునీరురాకతో పల్లెల్లో సమగ్రాభివృద్ధి చెంది సంక్షేమపథకాల అమలులో తెలంగాణ ప్రథమస్థానంలో ఉందన్నారు.ప్రతిగ్రామం కూడా పచ్చగా ఉండాలని మన ముఖ్యమంత్రి ఆలోచన త్రాగునీరు సాగునీరుతో తెలంగాణలో ప్రజలు రైతులు ఎంతో అభివృద్ధి చెందుతున్నారు అన్నారు.ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వామె వస్తుంది మూడో సారి కూడా మన సర్కారే అధికా రంలోకి వస్తుంన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయల్ ఫామ్ సభ్యులు లక్ష్మారెడ్డిలో మండల ప్రజా పరిషత్ కృష్ణ నాయక్ రశిల్దార్ పండు నాయక్ సర్పంచులు వెంకటరమణ నిర్మల మల్లయ్య మండల్ ఏఈ కాబీర్ దాస్ కృష్ణయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య బిఆర్ఎస్ నాయకులు క్యామ వెంకటేష్ గోపాల్ సత్యాం రజాకా సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం...

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లా తుది ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో తుది ఓటర్ జాబితా విడుదలకు ముందు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు క్రాస్ చెక్ చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు వచ్చిన ఫారం 6, డిలిషన్, మార్పు చేర్పులకు ఫారం 7,8 ల్లో వచ్చిన 31,865 ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో బీ.ఎల్.ఓల ద్వారా పరిశీలించడమే కాకుండా ఎ.ఈ.ఆర్.ఓ, ఈ.ఆర్.ఓ స్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరు 27,237 ధరఖాస్తులను పరిష్కరించామన్నారు. మిగిలిన 4628 ధరఖాస్తులను రానున్న రెండు, మూడు రోజుల్లో పరిష్కారిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల కమిషన్ ద్వారా ఓటరు జాబితాను 2918 నుంచి ఇప్పటి వరకు చేపట్టిన ఎస్.ఎస్.ఆర్‌ల వారిగా క్రాస్ చెక్ చేసుకోవడం, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్ల నమోదు గణాంకాలు ఏ విధంగా క్రాస్ చెక్ చేసుకోవాలనేది పి.పి.టి ద్వారా వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కలిగే ఉండే విధంగా చూసుకోవాలని, వాటిని ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సిబ్బంది, ప్లయింగ్ సా క్వడ్, ఖర్చు పద్దుల నిర్వహణ కమిటీలు, సరిహద్దు చెక్ పోస్టుల ఏర్పాటు తదితర అన్ని అంశాలపై ముందుగానే సన్నద్ధం కావాలని తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారితో పాటు అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్, రాష్ట్ర నోడల్ అధికారి లోకేష్‌కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ఆయా శాఖల అధికారులు గోవిందరాఉలు, వెంకటరమణ, రాంమోహన్‌రావు, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపిరాం, నాగరాజు, జాకీర్ అలీ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి.ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావుతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కి వచ్చి తమ సమస్యలు లిఖితపూర్వకంగా ఇస్తారని వాటిని సంబంధిత శాఖాధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈరోజు మొత్తం 80ఫిర్యాదులు వచ్చాయి.అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ యస్.తిరుపతి రావు,పి.డి.డి.ఆర్.డి.ఓ నర్సింహులు,సి.పి.ఓ వెంకటరమణ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్తు..!

- వ్యాపారంగా విద్యా వైద్యం - అపహాస్యంగా పరీక్షల నిర్వహణ

- యూనివర్సిటీ సినిమాను ఆదరించండి..

- మీడియా సమావేశంలో సినీ నటుడు, దర్శక నిర్మాత ఆర్ నారాయణమూర్తి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : దేశంలో విద్యా వైద్య కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయని, ప్రముఖ సినీ నటుడు, దర్శక నిర్మాత ఆర్ నారాయణమూర్తి అన్నారు. తాను నటించి దర్శకత్వం వహించి రూపొందించిన ఖయూ నివర్సిటీ' సినిమా ప్రమోషన్‌లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వం కళాశాలలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ఎంవీఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను సామాజిక చైతన్యం కోసమే సినిమాలు తీస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఇంగ్లిష్ అన్ని రంగాల్లో రాణించేలా తోడ్పాటు అందిస్తుందన్నారు. మనిషి జీవితం, జీతం కూడా ఆంగ్లంతో ముడిపడి ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యా, వైద్యం రంగాలను కొంత మంది వ్యాపారంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు విద్యా సంస్థల్లో చదివితేనే ర్యాంకులు వస్తాయని నమ్మకం కలిగేలా మీడియా లీలలు..పేరెంట్ గోలలు అన్నట్లుగా వ్యవహారాలు నడుస్తున్నాయన్నారు. విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అయితే వ్యవస్థ మొత్తం కుప్పకూలుతుందన్నారు. ఇందులో భాగంగానే పలు రాష్ట్రాల్లో ఉద్యోగ నియామకాలకు సంబంధించి నిర్వహించే పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీకేజీ, చూచి రాతలు - మిగతా3లో..

బిఆర్ఎస్ సంక్షేమ ప్రభుత్వం..!

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్, 84 మంది లబ్దిదారులకు రూ. 84,93,744 విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకమే లేదని, ఆడబిడ్డల పెళ్లి చేయాలంటే అప్పు చేసి, ఆస్తులు అమ్ముకోవాల్సిందే అనే విధంగా పరిస్థితి ఉండేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం రూ. 1,01,116 సాయంగా అందిస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుంది. 2014కు ముందు హన్వాడ మండలంలో 4821 మంది లబ్దిదారులకు నెలకు రూ 11,12,500ల పింఛన్లు వచ్చేవి. ఇప్పుడు 6133 మందికి రూ.1,43,54,128 అందిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పింఛన్ల కోసం ప్రభుత్వం రూ. 137.80 కోట్లను అందించామన్నారు. హన్వాడ మండలంలో మొత్తం 1612 మంది రైతులకు ఇప్పటివరకు రైతుబంధు ద్వారా రూ. 146.54 కోట్లు ఇచ్చామన్నారు.మండలంలో 36 మంది రైతులు వివిధ కారణాలతో మరణిస్తే రైతుబీమా పథకం ద్వారా వారికి రూ. 15.30 కోట్లను వారి కుటుంబ సభ్యుల ఖాతాల్లో వేశామన్నారు. గతంలో కనీసం మంచినీళ్లు కూడా లభించే పరిస్థితి లేదని, ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి శుద్ధమైన కృష్ణాజలాలను అందిస్తున్నామని చెప్పారు. ఒకప్పుడు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు గగనంగా ఉండేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయానికి మూడు గంటలకు కరెంటు మాత్రమే ఇచ్చి అన్నదాతను ఆగం చేశారని గుర్తు చేశారు. నేడు అన్నదాత సంక్షేమం కోసం 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడా లేనివిధంగా మండల కేంద్రమైన హన్వాడకు స్టేడియం మంజూరు చేసామన్నారు. మహబూబ్‌నగర్ నుంచి హన్వాడ, కోస్గి మీదుగా చించోలి వరకు పెద్ద హైవే పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ రహదారి పూర్తయితే కర్ణాటకకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. త్వరలో మహబూబ్‌నగర్‌లో జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల పనులను ప్రారంభించుకుంటామన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న స్థాయి పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల రమణారెడ్డి,వైస్ ఎంపిపి లక్ష్మిమోహన్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ కొండ లక్ష్మయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు మన్నన్, ఎంపిడిఓ ధనుంజయ, తహసిల్దార్ కిష్టానాయక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలాగౌడ్, సర్పంచ్ రేవతి సత్యం, ఎంపిటిసి యాదయ్య, జంబులయ్య పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ వచ్చాక హన్వాడకు మహర్ధశ
ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్
84 మందికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నాడు పాలమూరు వలసల జిల్లా....
నేడు పాడి పంటలకు పుట్టినిల్లు ...

- గత 60 ఏళ్లుగా లేని కరెంట్, నీళ్లు ఇప్పుడు ఎందుకొస్తున్నాయో ఆలోచించాలి...

- పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: తెలంగాణలో గత 60 ఏళ్లుగా లేని కరెంట్, నీళ్లు ఇప్పుడు ఎందుకొస్తున్నాయో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో 1 నుంచి 5 ఎకరాల వరకు పొలాలు ఉన్న సాగునీరు లేకపోవడంతో రైతులు పొలాలను వదిలీ ముంబాయి, హైదరాబాద్ పట్టణాలకు వలసలు వెళ్లేవారని, ఆ దుస్థితిని సీఎం కేసీఆర్ 9 ఏళ్లలో మార్చి చూపించారని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం తాడూర్ మండలంలో చేపడుతున్న పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్ర సోమవారం 12వ రోజుకు చేరుకోంది. ఇంద్రకల్, తాడూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాదయాత్రకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసుకోవడానికి విద్యుత్ లేక ఇబ్బందులు పడేవారని, కారు చీకట్లను చీల్చి పంటలు సాగు చేసుకోవడానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్నారని, ప్రతి గుంటకు సాగునీరు అందించేందుకు జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసి సస్యశ్యామలం చేశారని ఆయన పేర్కొన్నారు. అనాడు వలసలు వెళ్లిన ప్రతి ఒక్కరు నేడు గ్రామాలకు తిరిగివచ్చి అద్భుతంగా వ్యవసాయం చేసుకుంటున్నారని, ఉమ్మడి పాలమూరు జిల్లా పాడి పంటలకు పుట్టినిల్లుగా మారుతోందన్నారు. దీని వెనుక సీఎం కేసీఆర్ కఠోన శ్రమ ఉందని గుర్తు చేశారు. గతంలో తొలుసురి కాన్పులో ఆడబిడ్డ వద్దు... మగడబిడ్డ కావాలని ఎంతో మంది దేవుళ్లకు మొక్కినమని, ఆడబిడ్డ పుడితే ఎంతో బాధపడ్డామని, కానీ నేడు ఆడబిడ్డ పుడితే పండుగ చేసుకుంటున్నామని, సీఎం కేసీఆర్ హయంలో ఆడబిడ్డ పుడితే పుట్టినప్పుడు కేసీఆర్ కిట్, చదువుకోవడానికి గురుకులాలు, వివాహ సమయంలో కళ్యాణలక్ష్మి, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటి వరకు 1174 మంది రైతులకు 19 కోట్ల ఖాతాల్లో జమయ్యాయని, 330 మందికి ఆసరా ఫించన్ల ద్వారా 5 కోట్లు అందాయని, కళ్యాణలక్ష్మి ద్వారా 57 మందికి 57లక్షలు అందాయని, రైతు భీమా ద్వారా 26 మంది రూ.5లక్షల చొప్పున రూ.1.30కోట్ల వచ్చాయన్నారు. ఇంద్రకల్ నుంచి యాదిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో రూ.2కోట్ల 20లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టామని సూచించారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు రాబోవు రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్ర ద్వారా విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు తమ సంప్రదాయ బద్ధంగా యాదవులు గొర్రె పిల్ల, గొంగడిని, గౌడ్‌లు కల్లు కుండను అందించి సన్మానించారు. మహిళలు బోనాలతో స్వాగతం పలికారు. అదే విధంగా అక్టోబర్ 6,7,8 తేదీల్లో నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి గొర్రెపల్లి, గొంగడిని అందజేస్తున్న యాదవ సోదరులు

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి కల్లు కండును బహుకరిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: ప్రజావాణిలో కలెక్టర్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచవద్దని, ఇదే విషయాన్ని మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులకు సైతం తెలియజేసి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీనివల్ల ఫిర్యాదుదారులకు వారి సమస్య తక్షణమే పరిష్కారం కావడం వల్ల మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగం, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితర అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్ డిఆర్‌డిఓ యాదయ్య, డిఆర్ఓ కెవివి రవికుమార్, ఆర్డీఓ అనిల్‌కుమార్, జడ్పీ సీఈఓ జ్యోతి, జిల్లా అధికారులు, ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

మేకిన్-ఇన్-ఇండియా రూపకర్త ప్రధాని మోడీ సభకు తరలిరండి..!!

- భూత్పూర్ వద్ద ప్రధాని సభాస్థలి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బీజేపీ జాతీయ నేత జితేందర్‌రెడ్డి

భూత్పూర్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : విశ్వగురు,ప్రపంచం మెచ్చిన నేత,మేకిన్- ఇన్- ఇండియా రూపకర్త, జీ-7దేశాలకు ప్రాతినిత్యం వహించి ప్రపంచదేశాలలో భారత్‌ను అగ్రగామిగా నిలిపి, చంద్రయాన్- 3 ద్వారా చంద్ర మండలం దక్షిణ ధృవం వద్ద భాచత జెండా నెగురువేసి,ప్రపంచదేశాలు గర్వించే విదంగా భారత అంతరిక్ష అణుసత్తాను చాటిన భారత ప్రధా ని నరేంద్రమోడీ అక్టోబర్ ఒకటవ తేదిన పాలమూర్ జిల్లాకు వస్తున్న సందర్భంగా పాలమూరు ఉమ్మడి జిల్లాల ప్రజలు ప్రధానికి అఖండ స్వాగతం పలకాలని బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపి ఎపి జితేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం ప్రధాని మోడీ బహిరంగపభ జరిగే భూత్పూర్ పట్టణంలోని అమిస్తాపూర్ వద్ద సభాస్థలి ప్రాంగణ నిర్మాణ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు, సీఎం కేసీఆర్ బూటకపు నాటకాలు పాలమూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఇంకాపూర్తికాని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 31పంప్‌లకు గాను ఒకే ఒక పంప్‌ను హడావుడిగా ప్రారంభించి పాలమూరు ప్రజల్ని మభ్యపెట్టేందుకు ప్రయత్నించారని,ఆయన ప్రారంభించిన నాలుగు గంటల్లోని పంప్ పనిచేయకపోవడం ఆయన తొందరపాటును గుర్తుచేస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు అంశాలు కేవలం ఎన్నికల స్టంటని పేర్కొన్నారు.అధికారం చేపట్టిన కర్నాటకలో కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతోందని,ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పనిగా సాక్షాత్తు ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం శివకుమార్ పేర్కొనడం కాంగ్రెస్ శుష్కవాగ్దానాలకు నిదర్శనాలుగా చెప్పవచ్చని ఎద్దేవా చేశారు.

ప్రధాని మోడీని పాలమూరు బరిలో నిలిపేందుకు కృషి చేస్తాం..

పాలమూరు ఎంపి స్థానం నుంచి పోటీ చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీని పలుమార్లు అభ్యర్థించామని ఆయన పరిశీలిస్తున్నారని,వచ్చే నెల 1న ప్రధాని పాలమూరుకు వస్తున్న సందర్భంగా మళ్లీ అభ్యర్థిస్తామని జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,ఎగ్గని నర్సింహులు, పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,జిల్లా అధ్యక్షుడు వీంబ్రహ్మచారితో పాటు పార్టీ నేతలు కేవీఎల్ఎన్ రెడ్డి,ప్రశాంత్‌రెడ్డి, భూత్పూర్ పట్టణఅధ్యక్షుడు రవీందర్,రూరల్ అధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా నాయకులు అంజయ్య,సురేందర్‌రెడ్డితో పాటు షరూఖ్,సదా నంద్, ఎంకంపల్లి మల్లేష్,పట్నం శ్రీశైలం,పట్నం మల్లేష్ పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ప్రధాని సభాస్థలి వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

ప్రారంభమైన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలు..

- పాలమూరు రైల్వే చరిత్రలో సువర్ణ అధ్యాయం

- పాలమూరు మీదుగా వెళ్ళనున్న రైలు

- రైలులో ఎన్నో ప్రత్యేకతలు..

- సమయంతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి

దేవరకద్ర,సెప్టెంబరు 25 ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా మీదుగా కొత్తగా వెళ్ళే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలు ప్రారంభమయ్యాయి.ఈ నెల 24 నుండి ఈ రైలు రాకపోకలను ప్రారంభించారు.ఇక హైద్రాబాద్ నండి మహబూబ్‌నగర్ నుంచి దేవరకద్ర మీదుగా ఈ రైలు పరుగులు తీయనుంది.పాలమూరు రైల్వే చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోది వీడియోలింక్ ద్వారా ఈ రైలును ప్రారంభించారు. భారతీయ రైల్వే నెట్‌వర్క్ పరిదిలో అత్యంత ప్రతిష్మాత్మకంగా హైద్రాబాద్-బెంగుళూరు(కాచిగుడ-యశ్వంత్‌పూర్)వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును(20703/20704) దక్షిణ మద్య రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చింది.ఈ కాచిగూడ-యశ్వంత్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు జిల్లాలో ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లా నుంచి ప్రతిరోజు అటు కర్నూల్,ఇటు హైద్రాబాద్‌కు వేలాదిమంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు.ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాకతో ప్రయాణికులకు సమయంతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చినట్లు అయింది.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రత్యేకతలు..

జిల్లా మీదుగా వెళ్ళే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో

ఆంజనేయస్వామి ఆలయంలో సప్తహమి కార్యక్రమం

శ్రీరంగాపురం మండలంసెప్టెంబర్ 25,ప్రభాతవార్త : మండల కేంద్రములోని ఆంజనేయ స్వామి ఆలయంలో సప్తాహం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు సోమవారము తెలిపారు.ఈ మేరకు ఆలయాన్ని ముస్తాబు చేశారు.హరినామ స్మరణ,సంప్రదాయ భజనలు,కీర్తనలు ఉంటాయని,మంగళవారం ఆలయంలో అఖండ హరినామ సప్తాహం జరుగుతుందని,అలాగే వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అభివృద్ధి దశ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

కల్వకుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణ పరిధిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పలు అభివృద్ధి పనులను సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో సిగ్రిగేషన్ సెంటర్, స్ట్రీట్ వెండింగ్ జోన్ మరియు కార్యాలయ ఆవరణలో ఉన్న పార్కులను అభివృద్ధి చేశామని, వాటిని త్వరలోనే ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని అడిషనల్ కలెక్టర్‌కు సూచించారు. అలాగే పట్టణ పరిధిలో ఇంకా కొన్ని అత్యావసరంగా చేసుకోవాల్సిన పనులు ఉన్నాయని, వాటిని గుర్తించి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్ బాలునాయక్, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ శివకృష్ణ, తాహేర్ అలీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

హాల్ నిర్మాణానికి రూ.4లక్షల ప్రొసిడింగ్ మంజూరు...

కల్వకుర్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్, మందుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరడంతో స్పందించిన ఆయన... ఎస్సీ కమ్యూనిటీ హాల్, మందుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు రూ.4లక్షల చొప్పున మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ కాపీలను అందించారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డిలు కసిరెడ్డి నారాయణరెడ్డి అందించిన ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు జీఎస్ఆర్ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న, మందుల సంఘం రాష్ట్ర నాయకులు ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో ప్రధాన్యత ఇవ్వండి..

-భట్టివిక్రమార్కను కలసిన కొండ ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,సెప్టెంబరు 25 ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో ఓ యువకునిగా తనకు ప్రధాన్యత ఇవ్వాలని దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షుడు బట్టి విక్రమార్కను కోరారు.హైద్రాబాద్‌లో సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు బట్టి విక్రమార్కను దేవరక్ర దకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో కలిసి కాసేపు బట్టి విక్రమార్కతో ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు.పార్టీ లో యువకుల పాత్ర చాలా కీలకమని,యువకులు ఉంటే సాదించలేనిది ఏది లేదు కాబట్టి దానిని పార్టీ అదిష్టానం గ్రహించాలన్నారు.యువకులకు ప్రాధాన్యత ఇస్తామని రాహుల్‌గాంధీ అన్నమాటను నిజం చేయలని ఆయనను ప్రశాంత్‌రెడ్డి కోరారు.దేవరకద్ర నియోజకవర్గ యువకునిగా తనకు వచ్చే ఎన్నికల్లో ప్రధాన్యత ఇవ్వాలని బట్టి విక్రమార్కను కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు.

చిక్కెపల్లిలో లడ్డూ వేలం ధర రూ.1,44,444

పానగల్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:చిక్కేపల్లిలో వినాయకుని లడ్డు వేలం 1,44,444 రూపాయలు పానుగల్ మండల కేంద్రంలోని చిక్కేపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రెడ్డిస్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన పోతుల ప్రకాష్ రెడ్డి లక్ష నల బ్బై నాలుగు వందల నల బ్బై నాలుగు రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు.వారం రోజులుగా వినాయకునికి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం రాత్రి నిమజ్జనం సందర్భంగా వేలం పాట నిర్వహించారు.ఆదివారం రాత్రి నిమజ్జనం సందర్భంగా వేలం పాట నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు చేసి గ్రామ సమీపంలో వున్న చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంత బాలస్వామి యాదవ్.వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గంగుల ధనుంజయ రెడ్డి,బీరం ప్రతాప్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,రాజారెడ్డి,సత్య శిలా రెడ్డి,మురళి,రామచంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకట రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన జనరల్ సెక్రెటరీ బంగ్లా రవి

నవాబ్‌పేట,సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మండలంలో రెండు గ్రామాలలో నూతనంగా ఇద్దరు గ్రామ కమిటి అధ్యక్షులను డిసిసి జనరల్ సెక్రెటరీ రవిందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నీరెడ్డి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్నుకో వడం జరిగింది.ఆర్సిపురం అధ్యక్షులుగా సత్యం. దేవల్లి గ్రామ అధ్యక్షులుగా షబిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారికి డిసిసి జనరల్ సెక్రెటరీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని గ్యారంటీ ఆరు పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది. ఆ పథకాలను అందరు పెద్ద ఎత్తున ప్రతి కార్యకర్తల ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజలలో ఎల్లవేళలా ఉండాలని, కష్టపడిన వారికి పార్టీ గుర్తింపు ఇస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో షబ్బీర్ అలీ, అబ్రహాం, జంగన్న, నీల్య, ఖాజా, వెంకటేష్, శ్రీహరి, మైనొద్దిన్, కృష్ణయ్యగౌడ్, వెంకటేష్, షబ్బి, రాజు, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

ఉప్పునుంతల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల బిసి కాలనీ (తూర్పు)లో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బిజెపి అచ్చంపేట నియోజ కవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా,సింధూర రెడ్డిలు పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. ప్రథమ విజేతగా భాగ్యలక్ష్మి గెలుపొందగా, ద్వితీయ బహుమతి పూజ,తృతీయ బహుమతి మేడమోని మౌనికలు విజేతలుగా నిలిచారు. అనంతరం శ్రీకాంత్ భీమా దంపతులను కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తదుపరి బతుకమ్మ ఆట ఆడారు కార్యక్రమంలో మహిళామోర్చా అచ్చంపేట పట్టణ అధ్యక్షురాలు మహేశ్వరి, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకురాలు నిషాద్, చైతన్య, గణేష్, ఉత్సవ కమిటి సభ్యులు మేడమోని తిరుపతయ్య, అనుపటి నాగరాజు, నరేష్‌గౌడ్, మేడమోని తిరుపతయ్య, అంజి, కృష్ణ, దొంతు రాజు, మేడమోని హరీష్, మొగిలిసాయి, ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

వెల్దండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె సోమవారానికి 15వ రోజుకు చేరుకుంది. సోమవారం సమ్మెకు మద్దతుగా పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి క్రమబద్ధీకరణ చేయాలని, వారి నెలకు రూ.26వేల వేతనం చెల్లించాలని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. సంఘీభావం తెలిపిన వారిలో నాయకులు మల్లేష్, వినోద్, మహేందర్, అనిల్‌తో పాటు అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాడవాడలా పూజలందుకొంటున్న గణనాథులు..

- నైవేధ్యాలు సమర్పించి భక్తుల పూజలు.. - నేడు దేవరకద్రలో వినాయకుల నిమజ్జనం

దేవరకద్ర వాసవిమాత అలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

దేవరకద్ర,సెప్టెంబరు ప్రభాతవార్త 25: దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో గణనాథులు నిత్యపూజలు అందుకొంటున్నాయి. ప్రతి ఏడాది వినాయచవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. దేవరకద్రలోని బండగేరిలో వినాయకుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్తానంలో కూడ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వినాయకుడి మూల విగ్రహాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి హరిశంకరశర్మ,చైర్మెన్ కల్వకన్యయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోస్ట్‌ఆఫీస్ దగ్గర,తీగలప్పకట్ట,దళితవాడ,ఆంజనేయస్వామి,చెన్నకేశవస్వామి గుడి, కొత్తబస్టాండు,తాయమ్మవా డ, రైలే ్వస్టేష న్ తదతర ప్రాంతాలలో కూడ వినా యక ప్రతిస్థాపన కార్యక్ర మాలను నిర్వహించి పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని అయా గ్రామాలతో కూడ గణనాథులకు నిత్యపూజలు చేస్తున్నారు.అన్నదానాలు, ప్రసాదపంపిణీ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు. వినాయక మండపాలను పోటాపోటిగా అలంకరించి ఈ పూజలు చేస్తున్నారు.ఆయా మండపాల వద్ద సంస్కృతిక కార్యక్రమాలను నిర్వమిస్తున్నారు.వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు.

చెరువు వేలంపాట మళ్లీ నిర్వహించాలి

విలేఖరులతో మాట్లాడుతున్న కమిటి సభ్యులు

మక్తల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మత్స్యకార్మిక సొసైటీ సభ్యులు రవికుమార్, కారంపొడి శ్రీను, వాకిటి శ్రీనివాసులు, కట్ట వెంకటేష్‌లు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది చేతుల్లోనే మనకార్మిక సొసైటీ బందీగా ఉందని తక్షణమే సొసైటీని బహిరంగ పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. మక్తల్ మండల కేంద్రంలో స్థానిక మున్సిపాలిటీలో గత 20.07.2023 మత్స్యకార్మిక సంఘం భవనంలో డైరెక్టర్లు, పెద్దలు అందరు కలిసి మక్తల్ పెద్దచెరువు తిరుమలయ్య చెరువుకు వేలంపాట నిర్వహించడం జరిగింది.ఈ వేలం పాటకుగాను 2023 సంవత్సరం నుండి 24,25 సంవత్సరం వరకు అనగా రెండుసంవత్సరాలకుగాను 24లక్షల పదివేల రూపాయలకు కమిటి సభ్యులు జి.బుగ్గప్ప దక్కించుకున్నారు.వారు ఇప్పటివరకు ఎలాంటి డబ్బులు చెల్లించలేదు. అధ్యక్షులు, డైరెక్టర్లు అందరు కలిసి మళ్లీ టెండర్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఎన్ని రూపాయలు కమిటికి వచ్చాయి. ఎంత మందికి లబ్ది చేకూరింది. ఎవరెవరికి ఎంత పంచారు. నేడు మత్స్య కార్మిక సొసైటీలో ఎంత డబ్బులు ఉన్నాయి అని బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పికె నరసిం హ, రమేష్‌కుమార్, దంతనూరి శ్రీను తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు..బహుమతులు అందజేత..!

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మక్తల్,సెప్టెంబరు25 ప్రభాతవార్త:స్వచ్ఛతహి సేవ 2023 కార్యక్రమంలో భాగంగా సోమవారం దాసర్‌దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, ముగ్గుల పోటలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శారద మాట్లాడుతూ రాబోయే అక్టోబర్ 2 గాంధి జయంతిని పురస్కరించుకుని కమ్యూనిటి భాగస్వామ్యం ద్వారా జన ఆందోళనను రూపొందించే లక్ష్యంతో కార్యకలాపాలను చేపట్టడం కోసం ఈ సంవత్సరం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా (ఎస్‌హెచ్ఎస్) ప్రచారం జరుపడుతుందని సంపూర్ణ స్వచ్ఛగ్రామం ప్రాముఖ్యతను ప్రచారం చేయడానికి పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనను బలోపేతం చేయడానికి , దేశవ్యాప్త భాగస్వామ్యంతో స్వచ్ఛభారత్ దివస్ (2 అక్టోబర్)కి నాందిగా జరుపబడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు విధుర్‌కుమార్, రవిందర్‌రెడ్డి, మారుతి, మహేశ్వరిలతోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్‌కుమార్

గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బృంగి ఆనంద్‌కుమార్

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని పాత వాణి ఆసుపత్రి కాలనీలో కల్కి వినాయక బృందం, అమ్మ ఆసుపత్రి ప్రక్కన ప్రతిష్టించిన గణనాథులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలంతా పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు గణనాథుడిని పూజించాలని, ఈ యేడాది పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో మెలుగాలని వేడుకున్నారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డిలతో పాటు పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోరటి శ్రీనివాస్, నాయకులు చిన్న రాంరెడ్డి, గంప వెంకటేష్, పడకంటి వెంకటేష్, జగదీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఈడిగి సత్యంగౌడ్ ..

మండల కాంగ్రెస్ కమిటిని ఎన్నుకున్న దృశ్యం

నవాబ్‌పేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : నవాబ్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం చౌడపూర్ గ్రామంలో గ్రామ కమిటీలు వేసి రేకుల చౌడాపూర్ గ్రామంలో గ్రామ అధ్యక్షుడిగా మూడోసారి ఈడిగి సత్యంగౌడ్‌ను, ప్రధాన కార్యదర్శిగా ఎంబడి బాలకృష్ణయ్యలను ఎన్నుకున్నారు. గ్రామ బిసిసెల్ అధ్యక్షుడు ఈడిగి అనంతరాములు, ప్రధాన కార్యదర్శిగా గోనెల జంగయ్య, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కాసుల వాద సాయన్న, ప్రధాన కార్యదర్శిగా కుక్కల యాదయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షబీర్ అలీ, కొల్లూరు సీనియర్ నాయకులు ఖాజా, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైనొద్దిన్, డిసిసి ఎస్టీసెల్ కన్వీనర్ నీల్యనాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రేమ్‌చంద్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు హరినాయక్, మండల నాయకులు శ్రీహరి, సత్యంగౌడ్, శామ్యుల్, చౌడూర్ సర్పంచ్ వెంకట్, కొల్లూరు ఎదిరె జగన్న పాల్గొన్నారు.

జిల్లాలో జోరుగా ట్రస్మా సభ్యత్వ నమోదులు..!!

- ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్

భూత్పూర్ ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో సభ్యత్వ నమోదు ఫారమ్‌ను కరస్పాండెంట్,ప్రిన్సిపాల్‌లకు అందిస్తున్న లక్ష్మణ్,వంశీమోహన్‌రెడ్డి

భూత్పూర్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు త్వరలో జరిగే సంస్థాగత ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టినట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు. నమోదులో భాగంగా లక్ష్మణ్ సోమవారం అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డితో కలిసి అడ్డాకుల,మూసాపేట్,భూత్పూర్ మండలాల్లోని ఆయా పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టారు.ఇందులో భాగంగా వారు భూత్పూర్ మండలం అన్నాసాగర్,భూత్పూర్‌లలో పలు పాఠశాలల కరస్పాండెంట్లను కలిసి సభ్యత్వ నమోదు చేయించారు.పట్టణంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య,ప్రిన్సిపాల్ చాముండేశ్వరిలను కలిసి సభ్యత్వం నమోదు చేయించారు.

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికార్యక్రమంలో అదనపు కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 160 వినతులను స్వీకరించారు.అందులో 112ధరఖాస్తులు ధరణివికాగా 48 ధరఖాస్తులు పచాయతీరాజ్,మున్సిపల్, మహిళా శిక్షసంక్షేమ,బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామా రావు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం వెంటనే చేయాలని సూచించారు. ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ ధరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసీల్దార్ల ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ల ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ఆర్డీఓలు, ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్.ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగ్‌రావు, డీటీ బాలరాజు, ఈడియం నరేష్, ఎన్ఐసీ హర్షద్ తదితరులు ఉన్నారు.

దేవన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

మల్దకల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మల్లకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన దేవన్న అనారోగ్యంతో బాధపడుతున్న నిన్నరాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండల కృష్ణమోహన్‌రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దివాకర్ రెడ్డి, సత్యారెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కురుమన్న, చంద్రశేఖ ర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేత

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్లకు వేతనాలు పెంచాలని పిలుపులో భాగంగా మొదటిరోజు సమ్మెలో మాగనూరు మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ధర్నానుద్దేశించి సిఐటియుజిల్లా కోకన్వీనర్ పి.ఆంజనేయులు మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఫిక్స్డ్ వేతనాలు 18వేలు ఇవ్వాలని, వారికి ఉద్యోగభద్రత కల్పించాలని,హెల్త్ కార్డులు ఇచ్చి పెన్షన్ సౌకర్యం 5లక్షలు ఇవ్వాలని,మట్టిఖర్చులు రూ. 50వేలు ఇవ్వాలని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడి రాష్ట్రంలో అత్యధికంగా మరణాల సంఖ్య తగ్గించిన ఘనత ఆశాలదన్నారు.ఇప్పటికే చాలామంది ఆశాలు పని ఒత్తిడి పెరిగి పని ప్రదేశాల్లో చనిపోతున్నారని ప్రభుత్వంనుండి వారికి ఏ మాత్రం సహకారం లభించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వారిని గుర్తించి ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని చనిపోయిన వాళ్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ జిల్లాకార్యదర్శి గౌరమ్మ,మాగనూరు మండల అధ్యక్షురాలు శాంతమ్మ, రేణుక, పద్మ మ్మ,అనురాధ,శృతి,పారిజాత, అనిత, పార్వతమ్మ పాల్గొన్నారు.

ఆశాలకు పనిభారం తగ్గించాలి..

సమస్యలు పరిష్కరించాలి..సిఐటియు నాయకులు దీప్లానాయక్

బాలానగర్,సెప్టెంబరు25 ప్రభాతవార్త: ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి వివిధ రకాల సమస్యలను ఎరిష్కరించాలని సిఐటియు నా యకులు దీప్లానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలో ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెను దీప్లానాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాటిటీ సౌకర్యాలు కల్పించాలన్నారు. పారితోషికం కాకుండా కనీస వేతనాలు ఇవ్వాలని, ఆశాలపై పనిభారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు , ప్రమాద భీమా 5 లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులకు రూ. 50 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, యూనియన్ నాయకులు సావిత్రి, అమృత, యాదమ్మ, వినీల, జంగమ్మ పాల్గొన్నారు.

అమ్మనాన్న గురువుకు పాదపూజ...

కల్వకుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమ్మనాన్న గురువులకు పాదపూజ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి...

- పనికి తగిన వేతనం అందించాలి...- యూనియన్ అధ్యక్షురాలు రఫిక సుల్తానా

కల్వకుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగిన వేతనం అందించాలంటూ యూనియన్ అధ్యక్షురాలు రఫిక సుల్తాన డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ 1970 అక్టోబర్ 2న బాలింతలు, గర్భిణీలు, మాత శిశువుల ఆరోగ్యం కోసం ఐసీడీఎస్ ఏర్పాటు చేసి 48 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత చేయకుండా అతి తక్కువ వేతనాలను అందిస్తూ వేధించడమేమిటని ఆమె ప్రశ్నించారు. ఆశా వర్కర్లు చేస్తున్నటువంటి పనిభారం ఎక్కువై చాలా మంది మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగిన సమాన వేతనం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ శాఖలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జహేద, వరలక్ష్మి, జ్యోతి, ప్రశాంతి, నిర్మల, మంజుల, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు దక్కని పురస్కారం..

ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు దయానంద్

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలో 24న జిల్లా పరిషత్ కార్యాలయంలో సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు పురస్కారాల పేరిట ఉపాధ్యాయులను అవమానపరిచారని ఆరోపించారు.సాహితి కళావేదిక ఉపాధ్యాయులను సత్కరించడం మంచి ఆలోచన ఐన ఎంపిక విధానం సరి లేదన్నారు.సాహితీ కళా వేదిక ఉపాధ్యాయులను ఆలోచన ఐన ఎంపిక విధానం సరి లేదన్నారు.సాహితీ కళా వేదిక ఉపాధ్యాయులను వారి విద్యా అర్హత నైపుణ్యం చూశారా.అనుభవం వారి ఫలితాలు సేవా భావం చూసి చేశారా ఎలా ఎంపిక చేశారో బహిరంగ పరిచాలి ప్రశ్నిం చారు.ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలను అర్హులైన వారికి అందజేయాలని ఎలాంటి ఉందస్తూ ప్రణాళిక లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఉపాధ్యాయుల మనోభావాలు తియ్యడమే తెలిపారు.

వికలాంగులను ఆదుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం:సర్పంచ్

కోయిల్‌కొండ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను ఆదుకుంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నదని కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరా పింఛన్ల పథకాన్ని లబ్దిదారులకు రూపాయలు నాలుగు వేల 16లను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు టివి ఖాజామైనొద్దిన్, డి. నారాయణగౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్, పార్టీ నాయకులు కురుమయ్య, వెంకట్‌రాములు, వార్డు సభ్యులు ఆంజనేయులు, శ్రీనివాసులు,నగేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్టు ఛైర్మన్

కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శంకరమ్మ సేవాదళం ట్రస్టు

ఇటిక్యాల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని షాబాద్ గ్రామానికి చెందిన బోయ సవరమ్మ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్ పోతురాజు సోమనాద్రి గ్రామానికి చేరుకుని ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా బాధితకుటుంబానికి 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులు, గ్రామ స్తులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బాబు, చాకలి బుచ్చన్న, మంద దేవన్న, రామకృష్ణ, సిరాజ్ పాల్గొన్నారు.

ఎల్ ఓ సి చెక్కులను అందజేసిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : వీపనగండ్ల కేంద్రంలోని పులర్ చర్ల గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన బత్తుల సింధుజ భర్త రామ్ 16 వేల రూపాయల బత్తుల శాంతమ్మ వెంకటయ్య 9500 బత్తుల లక్ష్మి భర్త రామచంద్రయ్య 33500/ లక్ష్మీదేవమ్మ భర్త విలేకరి నారాయణ 13వేల రూపాయలు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేద మధ్యతరగతి కుటుంబాలు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి ఎంతో మేలు చేస్తుందని పేదవారికి ఆర్థిక భారం కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ దోహదపడుతుందని వారి సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి భాస్కర్ రెడ్డి,గాలన్న రైతు బంధు అధ్యక్షుడు కోదండన్,పెద్ద బాలస్వామి బొడ్డుపల్లి మన్యం,బిజ్జ విజయ్ కుమార్,వడ్డే తిరుపతయ్య,బిజ్జ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితపై జాగ్రత్తలు తిసుకోవాలి..

ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త: రానున్న ఎన్నికల ప్రధాన అధికారి ఓటర్ జాబిత పై అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు.సోమవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొన్నారు.వనపర్తి జిల్లా తుది ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వివరించారు.తుది ఓటర్ జాబితా విడుదలకు ముందు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు,క్రాస్ చెక్ చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటరునమోదుకు వచ్చిన ఫారం 6డిలిషన్,మార్పు చేర్పులకు ఫారం 7,8 లను క్షేత్రస్థాయిలో బి.ఎల్ఒల ద్వారా పరిశీలించడమే కాకుండా ఎ.ఈ.ఆర్ఓ స్థాయిలో క్షుణ్ణంగా అధ్యమనం చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల కమిషన్ ద్వారా ఓటరు జాబితాను 2018 నుండి ఇప్పటి వరకు చేపట్టిన ఎస్.ఎస్.ఆర్ ల వారీగా క్రాస్ చెక్ చేసుకోవటం.దివ్యంగులు,ట్రాన్స్ జెండర్‌లు నూతన ఓటర్ల నమోదు గణాంకాలు ఏ విధంగా క్రాస్ చెక్ చేసుకోవాలి అనేది పి.పి.టి ద్వారా వివరించారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కలిగి ఉండే విధంగా చూసుకోవాలని,వాటిని ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు కావలసిన సిబ్బంది.ఫ్లయింగ్ స్క్వాడ్,ఖర్చు పద్దుల నిర్వహణ కమిటీలు,సరిహద్దు చెక్‌పోస్ల ఏర్పాటు తదితర అన్ని అంశాల పై ముందుగానే సన్నద్ధం కావాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తిరుపతి రావు,తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్తు..!

మొదటి పేజీ తరువాయి భాగం...

జరుగుతున్నాయని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు కాయాకష్టం చేసి పిల్లలను చదివిస్తే ఉద్యోగాలు సాధించాలన్న యువత కలలు, వారి ఆశలు ఆశయాలు అడియాశలువుతన్నాయన్నారు. తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించే పరీక్షలు అపహాస్యం అవుతున్నాయన్నారు. దీంతో ఏండ్లుగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ సమస్య దేశవ్యాప్తంగా విపత్తుగా మారిందన్నారు. రాష్ట్రపతి తక్షణమే స్పందించాలని, ఇటువంటి జరగకుండా తక్షణమే చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేటి సమాజంలో జరుగుతున్న ప్రధాన అంశాలను తీసుకొని యూనివర్సిటీ చిత్రం రూపొందించామన్నారు. అక్టోబర్ 13న విడుదలయ్యే చిత్రాన్ని విద్యార్థులు, యువత, చిన్న పిల్లలు పెద్దలు అందరూ చూసి ఆదరించాలని కోరారు. ఆయన హైదరాబాద్ నుంచి బస్సులు మహబూబ్‌నగర్‌కు వచ్చి, అక్కడి నుంచి కళాశాలలకు ఆటోలో ప్రయాణించడం విశేషం.

మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి...

- ప్రతి మూడు నెలలకొకసారి వైద్య శిబిరం నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్

వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకుంటున్న మున్సిపల్ కార్మికులు

గ్రంథాలయ భవనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

కల్వకుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: పట్టణంలో పారిశుధ్య పనులు చేపడుతున్న కార్మికులకు ప్రతి మూడు నెలలకొకసారి వైద్య శిబిరాలు నిర్వహించి వారి ఆరోగ్యాలను కాపాడాలని అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి కార్మికులకు అవసరమైన వారికి మందులు అందించి వారి ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు సూచించాలన్నారు. పట్టణ పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు వారు చేసే పారిశుధ్య నిర్వహణ సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాలు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీప్యూటీ డీఎంహెచ్ఓ భీమా, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్ బాలునాయక్, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, నట్‌రాజ్, వెంకటేష్, డాక్టర్లు సౌమ్య, సాయినాథ్, డాక్యానాయక్, వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్లు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ భవన పరిశీలన...

కల్వకుర్తి పట్టణంలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి పరిశీలించారు. గ్రంథాలయానికి పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుంచి పాఠకులు వస్తుంటారని, భవనం పూర్తిగా కూల్చి నూతన భవనాన్ని నిర్మించాలని అడిషనల్ కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కోరారు. దీనికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులను ప్రారంభిద్దామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్ బాలునాయక్, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బిజ్వారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే..

వడ్డెరసంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరిన నాయకులు

హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మల్దకల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం పర్యటించారు. అదే విధంగా బిజ్వారం గ్రామంలోని వడ్డెర సంఘం కమ్యూనిటి హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామ పర్యటనలో భాగంగా బిజ్వారం గ్రామానికి కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ గోకరన్న, కొంకల చిన్నరాముడు, కొంకలకృష్ణ, కొంకల రాముడు, కొంకల వెంకటేష్, రేపల్లె యల్లప్ప, శుభాన్, జంగం గంగయ్య, రాంబాబు, రొట్ల పులుసు రాంబాబు, కొంకల ప్రతాప్, కొంకల విష్ణుతో పాటు మాజీ సర్పంచ్ కృష్ణ, కోతి గోపాల్, కుక్కల నీలం, సుద్ద సూరిరెడ్డి, తొల అంజి, తెలుగు నర్సింహులు, తెలుగు వీరేష్, తెలుగు పీకన్న, వడ్డె పరుష, కొత్తగేరు కోతెన్న, కుక్కల బుడ్డలక్ష్మన్న,కుక్కల రాజు, గుడికాటి కిష్టన్న, గోపాలకృష్ణ, వడ్ల బలరాముడు, కుందేలు గోవింద్, ఈడిగి శంకరయ్య,కళ్ల బండి గోపాల్, జెసిబి శంకర్, లక్ష్మన్నతో పాటు దాదాపు 100 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. దేశంలో, ఏరాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దివాకర్‌రెడ్డి, సత్యరెడ్డి, రమేష్, సోమేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కురుమన్న, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కనాయపల్లి ముంపు బాధితులు

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కానాయపల్లి ముంపు బాధితులు తమ పునరావాస కేంద్రం విసయంలో ఒక పరిష్కారం మార్గంతో రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు.సోమవారం కానాయపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు బాధితులు కలెక్టర్ ను కలిశారు.కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వారితో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి.డి.యఫ్ అవార్డు పొందిన 1034 ముంపు కుటుంబాలకు లక్కీ డిప్ ద్వారా ప్లాట్లు కేటాయించి అనంతరం 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న వారికి,పి.ఎ.ఎఫ్ అవార్డు పొందిన వారి తగ్గిన న్యాయం చేస్తామని తెలిపారు.స్పందించిన ముంపు బాధితులు 1034 పి.డి.ఎఫ్ అవార్డు పొందిన వారికి ఇప్పుడు ప్లాట్లు ఇచ్చి తర్వాత పి.ఎ.ఎఫ్,వారికి ప్లాట్లు ఇవ్వడం వల్ల పి.ఎ.ఎఫ్ పొందిన 95 మంది నష్టపోతారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ముంపు బాధితుల కుటుంబం లో పి.డి.ఎఫ్.తో పాటు పి.ఈ.ఎఫ్,వారికి బాధితులు 1034 పి.డి.ఎఫ్ అవార్డు పొందిన వారికి ఇప్పుడు ప్లాట్లు ఇచ్చి తర్వాత పి.ఎ.ఎఫ్,వారికి ప్లాట్లు ఇవ్వడం వల్ల పి.ఎ.ఎఫ్ పొందిన 95 మంది నష్టపోతారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ముంపు బాధితుల కుటుంబంలో పి.డి.ఎఫ్.తో పాటు పి.ఈ.ఎఫ్ అవార్డు పొందిన వారు,18 ఏండ్లు నిండిన వారు.జాబితాలో పేర్లు మిస్ అయిన వారు ఉన్నారని,అందరికీ ఒకేసారి ఇస్తే కుటుంబం వారీగా పక్కపక్కనే ఇళ్లు తీసుకుంటామని తెలిపారు.లక్కీ డిప్ ద్వారా కాకుండా ఎస్.ఈ.ఎస్ పద్దతిలో ప్లాట్లు కేటాయించాలని కలెక్టర్ ను కోరారు.ఇందుకు కలెక్టర్ సమాధానం ఇస్తూ పి.ఎ.ఎఫ్ పొందిన వారికి ప్లాట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉందని,అప్పటి వరకు ప్రస్తుతం పి.డి.ఎఫ్ అవార్డు పొందిన వారికి ప్లాట్లు కేటాయిస్తామని తెలిపారు.అనంతరం 18 ఏండ్లు నిండిన వారికి,పి.ఎ.ఎఫ్ వారికి సైతం న్యాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.అందుకు గ్రామస్తులు అభ్యంతరం తెలపడంతో మీరే ఒక పరిష్కార మార్గంతో రావాలని,అప్పుడు దాని అమలుకు సాధ్యసాధ్యాల పై చర్చిద్దామని చెప్పారు.అందుకు గ్రామస్తులు అంగీకరిస్తూ ఒక పరిష్కారం మార్గంతో వస్తామని సంతోషంగా వెళ్ళారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యస్,తిరుపతి రావు కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి గ్రామ సర్పంచ్ రావుల సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపిపి వడ్డె శ్రీను,బాజ గీరన్న,భీమన్న నాయుడు,ఇరుపునూరి రాజు,రవీందర్ గౌడ్,దారమోని గోవర్ధన్,వడ్డె నాగరాజు,దారమోని బాలరాజు తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

పండిత్ దయాల్ ఉపాధ్యాయ 107వ జయంతి వేడుకలు

జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజేపీ నేతలు

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 25,ప్రభాత వార్త : భారతీయ జనతా పార్టీ 2వ జాతీయ అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 107వ జయంతి వేడుకలను బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి బోస్ పల్లి ప్రతాప్,జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.... పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిట్టచివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలని ఆకాంక్షించిన గొప్ప నాయకులని కొనియాడారు.ఏకాత్మతా మానవతావాద దర్శనం సిద్దాంతం ప్రతిపాదించిన నాయకులని వారి సిద్దాంతం ఆధారంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈరోజు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేయడం వల్ల రెండు సీట్ల నుంచి 303 వరకు ఎంపీ స్థానాలు గెలిపించి 16 రాష్ట్రాల్లో సొంతంగా అధికారంలో ఉన్న అతి పెద్ద పార్టీగా బిజెపి అవతరించిందన్నారు.దేశంలో ,రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే బూత్ కమిటీలను పటిష్టం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి శ్రీశైలం,బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య,జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, కుమారస్వామి,బిజెపి జిల్లా కార్యవర్గ చిత్తారి ప్రభాకరబోయిల రామ్మోహన్,బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి బాబురావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కరీం,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నందిమల్ల రవి,రాయన్న సాగర్,దళిత మూర్తి నాయకుణ తదితరులు పాల్గొన్నారు.

దళిత వాడలకు ఉచిత విద్యుత్ 300ల యూనిట్లకు పెంచాలి

వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

అడ్డాకుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిఓ నంబర్ 342 ప్రకారం 101 యూనిట్ల విద్యుత్ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య మాట్లాడుతూ కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా జిఓ 342 వచ్చింది. ఈ జిఓ ప్రకారంగా ప్రతి దళిత కుటుంబానికి 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలి కాని మండల కరెంటు ఏఈ లైన్‌మెన్ దళితుల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ జిల్లాలో 26 వేల మంది లబ్దిదారులు ఉన్నారు. అడ్డాకుల మండలంలో దాదాపు 800లకు పైగా ఉన్నారు. వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం ఆరునెలల్లో ఒక సంవత్సరం డబ్బులు చెల్లిస్తుంది. ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ మళ్లీ దళితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు ఇది దుర్మార్గం అన్నారు. 300 యూనిట్ల వరకు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ, తమిళనాడు, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 300 యూనిట్ల కరెంటు అమలు అవుతున్నదని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, మండల నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ 101 యూనిట్లు గ్రామాల్లో సర్వే చేస్తే ఎక్కడ అమలు జరగడం లేదన్నారు. విద్యుత్ అధికారులు వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు అయిన వారినుంచి బలవంతంగా వసూలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జీవరత్నం, రమేష్, రామన్న, చంద్రకాంత్, శ్రీకాంత్, దేవదాసు, కృష్ణప్రకాష్, ఆంజనేయులు, చంద్రయ్య, మన్నెం వర్షరాం, రమేష్, భాను పాల్గొన్నారు.

ప్రమోద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

అడ్డాకుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : అడ్డాకుల మండలం బిఆర్ఎస్ నాయకులు వనపర్తి జిల్లా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్‌పార్టీ సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కన్మనూర్ గ్రామ సర్పంచ్ సుమతమ భీమ్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజవర్ధన్‌రెడ్డి, ఉద్యమ నాయకులు ఎం. రాఘవేందర్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పదవి బాధ్యతలు

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కోర్టులో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిగా బి.రవికుమార్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గత కొంతకాలంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పోస్ట్ ఖాళీగా ఉండడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు వనపర్తి కోర్టులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న బి.రవికుమార్ ను ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి కల్పించి ఇక్కడే పోస్టింగ్ ఇవ్వడంతో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది జడ్జిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు పానగల్‌కు ఎమ్మెల్యే బీరం రాక

పానగల్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : నేడు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రావు మాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆయాగ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు. అధికారులు మండల నాయకులు....కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

ఈవిఎంపై అవగాహన

చిన్నచింతకుంట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఈవిఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నచింతకుంట, మద్దూరు, అల్లిపూర్ గ్రామ సచివాలయాల వద్ద ఆయా గ్రామ

సామాన్యులకు ఈ-కెవైసి కష్టాలు..!!

- ఎఫ్‌పి దుకాణాలు,ఆధార్‌సెంటర్ల వద్ద బారులు తీరుతున్న జనాలు..

- రోజువారి కూలీలకు తప్పని తిప్పలు..

- పిల్లా,పాపలతో ఎఫ్‌పి,ఆధార్‌సెంటర్లకు జనాల పరుగులు..

భూత్పూర్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన ఈ-కెవైసీ జనాల్ని కష్టాలకు గురిచేస్తోంది. రేషన్ బియ్యం అందుకోవాలనుకునేవారికి కేంద్రం ఇటీవల తప్పనిసరి చేసిన కెవైసీ ద్వారా వేలిముద్రలు వేసి నమోదు చేసుకునేందుకు,రేషన్‌కార్డు,ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు జనాలు రేషన్‌షాపులు,ఆధార్‌సెంటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. బీపీఎల్ కార్డుహోల్డర్లకు సర్వర్లు, సిస్టమ్ మొరాయిస్తుండడంతో సామాన్యుల్ని కష్టాలకు గురిచేస్తున్నాయనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి.ఆధార్ కార్ట్ సెంటర్లు,రేషన్ షాపుల వద్ద జనం బారులు తీరి నుంచి ఉండడం కన్పించింది.గ్రామాల్లో రెక్కాడితేగాని డొక్కాడని సామాన్యులు సైతం తమ వ్యవసాయ పనులు, కూలీ పనులు మానుకుని వేలిముద్రల కోసం ఆధార్‌ను అనుసంధానం చేసుకునే యత్నంలో సర్వర్లు మొరాయిస్తుండడంతో పొద్దస్తమానం రేషన్‌షాపులు.ఆధార్ నమోదు కేంద్రాల వద్ద పడిగాడ్పులు పడి ఉండాల్సి దుస్థితి నెలకొంది.బీపీఎల్ కార్డులో ఉన్న తమ పిల్లా పాపలు,అత్తామామలు,కొడుకులు,కూతుళ్లతో క్యూలో నిల్చొని ఎదురుతెన్నులు చూడాల్సిన పరిస్థితి దాపురించింది.ఒక్కో రేషన్ షాపులో పాతికకు మించి అప్‌డేట్ అవుతుండడంతో రోజుకు వందల సంఖ్యలో బీపిఎల్ వినియోగదారులు ఫింగర్‌ప్రింట్ల కోసం తమ నెంబర్ వస్తుందని ఎదురు చూడడంలో కాలం గడిచిపోతోందని పలువురు వాపోతున్నారు.కూలీ పనులు మానుకుని ఈ-కెవైసి కోసం వేచి చూడాల్సిప పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్‌కార్డులో ఉన్న కుటుంబీకులతో కలిసి కూలీనాలీ మానుకుని ఇదే పెద్దపనిగా పెట్టుకుని అప్‌డేట్ కోసం పడిగాడ్పులు పడాల్సిన అవసరమేర్పడిందని పలువురు వాపోతున్నారు.తాము వేలిముద్రలు వేయకపోతే ఇక రేషన్‌బియ్యం ఆగిపోతాయనే బెంబేలుతో రేషన్‌షాపుల వద్దకు జనాలు పరుగులు తీస్తున్నారు.ఇదే పరిస్థితి ఆధార్ నమోదు కేంద్రాల వద్ద కన్పిస్తోంది.

ఘనంగా రాజశ్యామల యాగం..

కొల్లాపూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పట్టణం లోని లోటస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు సతీ సమేతంగా శ్రీరాజ శ్యామల యాగాన్ని నిర్వహించారు. వారం రోజులపా టు జరిగే ఈ యాగపూజ కార్యక్రమంలో పట్టణ మహి ళలు బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొల్లాపూర్ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు రా రోగ్యాలతో సుభిక్షగా ఉండేందుకు శ్రీ రాజశ్యామల యాగాన్ని నిర్వహిస్తు న్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు తెలిపారు. వేద పండితుల మధ్య వేదమంత్ర చరణాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 7 గంల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు ఈ పూజా కార్యక్రమం జరుగుతుందని ఈనెల 29 వరకు ఐదు రోజులు ఈ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిచేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ధరణి సమస్యలపై వికలాంగులు, వితంతులువు, వృద్ధాప్య పింఛన్లపై మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 14దరఖాస్తులు, భూ సమస్యలు ఇతర సమస్యలకు సంబంధించి 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డిసి సుబ్రమణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు కలెక్టర్ స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలనుంచి ఎన్నో ప్రయాసాలకు ఓర్చి వస్తారని వారి శాఖల వారిగా స్వీకరించి ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారితోషకం మాకొద్దు..

- కనీస వేతనం రూ.26వే ఇవ్వాలి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : పనికి తగ్గ పారితోషకం కాకుండా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వాలని, ఆశలకు రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ రూ.5లక్షలు, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశలు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీడీటీ కల్యాణ మండపం వద్ద, జడ్చర్ల మండలం కేంద్రంలోని ఎర్రసత్యం బస్టాండ్ వద్ద ఆశ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 30వేల మంది ఆశలు పని చేస్తున్నారని, వారందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా లాంటి మహమ్మారిని ఎదురించడంతో వారి సేవలు ఉన్నతమైనవన్నారు. 31రోజులు ప్రభుత్వం వీరితో సేవలు పొందుతుందని కానీ వేతనం రూ.9750 మాత్రమే చెల్లిస్తుందని పెరిగిన ధరలకు అవి ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్లలో నిర్వహించిన సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జలలక్ష్మీ, శివలీల, బాగి కృష్ణయ్య, నర్సమ్మ, సుగుణ, లక్ష్మీ, వసంత, ఇంద్రమ్మ,నజీమా,షబానా పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై వెంటనే చర్యలు చేపట్టాలి :జిల్లా ఎస్పీ

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని సివిల్ వివాదాలు పోలీస్ స్టేషన్‌లలో పరిష్కరించబడవనే విషయాన్ని ఫిర్యాదులకు తెలియజేయాలని ఎస్పీ సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన 6 ఆర్జీలను ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా వైర్లెస్ సెట్‌లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని సునిశితమైన అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, సివిల్ వివాదాలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 3 ఫిర్యాదులు, చీటింగ్‌కు సంబంధించి 1,ఇతర అంశాలపై 2 ఫిర్యాదులు వచ్చాయి.

ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

మక్తల్,సెప్టెంబరు25 ప్రభాతవార్త:నియోజకవర్గంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కర్నిస్వామి ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు నరెంద్రమోడీ అక్టోబర్ 1వ తేదీన మహబూబ్‌గనర్‌లో ఏర్పాటుచేసే బహిరంగసభకు విచ్చేయుచున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఇంచార్జి జంగయ్య యాదవ్, బిఎపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, జలంధర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి బూతు నుండి 50 మంది కార్యకర్తల తరలిరావాలని అన్నారు. కార్యక్రమం అనంతరం పండి ట దీన్‌దయాల్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ని వాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లానాయకులు భాస్కర్, నియోజకవర్గ కోకన్వీనర్ శ్రీనివాస్, బలరాంరెడ్డి, దేవరింటి నరసింహారెడ్డి, కల్లూరి నాగప్ప, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

ఘనంగా టీచర్లకు సన్మానం

నారాయణపేట ప్రతినిది, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సోమవారం స్థానికంగా వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా లైన్ బి. అంబదాస్‌రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రోగ్రాం చైర్మన్ లయన్ డి. బసవరాజ్ ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు వనజ దత్తు ప్రత్యేక ఆహ్వానితులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సద్గుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం చేపట్టారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంత చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గురువులను సన్మానించడం ఎంతో అభినందనీయమని ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి అందిస్తున్న సేవల పట్ల మక్తల్‌లయన్స్ క్లబ్ వారిని ప్రశంసించారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులు స్వప్న, హర్షియా, రాజగోపాల్, కె. గోపాలచారి, వి. వేణుగోపాల్ గుప్తా, కురుమయ్య, నందిత, శ్రీకాంత్, నగేష్, భాగ్యలక్ష్మి, జయశ్రీ ఉన్నారు.

కార్యక్రమంలో బలరాంరెడ్డి ఎంపిటిసి, లయన్స్ సభ్యులు కె. అంజన్‌ప్రసాద్, కోశాదికారి బి.కొండయ్య, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ రాజుల ఆశిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బి. చంద్రకాంత్‌గౌడ్, కె. శ్రీనివాసులు, డివిచారి, వి. నరెందర్, మామిళ్ల పృథ్విరాజ్, కట్టా వెంకటేష్, ఎ. సత్యనారాయణ,ఎంఆర్ రామచంద్రప్ప, సిద్ధి లింగయ్య, గురుకుల ప్రిన్సిపాళ్లు ఎం. రాములు పాల్గొన్నారు.

అధికార పార్టీలో రోజు రోజుకు పెరిగిపోతున్న వర్గపోరు..!

ఎమ్మెల్యే అనుచరుల గుండాగిరి

కారు దిగితే చంపుతామంటూ

బెదిరించారని ఎస్పీకి ఫిర్యాదు

మక్తల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో రోజు రోజుకు వర్గపోరు పెరిగిపోతుంది. ఒకరిపై ఒకరు దాడులు, కేసులు నమోదు చేసుకుంటున్నారు. వర్కటం జగన్నాథ్‌రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అనే చందంగా తయారైంది. సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై అనుచితంగా పోస్టులు పెట్టారని ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే అనుచరులు ఫిర్యాదు చేశారు దానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై ఉట్కూర్ పోలీసులు, సిఐ, ఎస్సై ఇరువులు కలిసి వర్కటం జగన్నాథ్‌రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సమాచారాన్ని సేకరించారు. పోలీస్ వారికి కావలసిన సమాచారాన్ని వర్కటం జగన్నాథ్‌రెడ్డి తెలిపారు. అనంతరం అక్కడ నుంచి మక్తల్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమీపాన టిఆర్ఎస్‌కు చెందిన కొంతమంది అక్కడికి చేరుకుని వారిని అడ్డుగించడం జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. కొంతమంది టిఆర్ఎస్ నాయకుల సాయంతో వర్కటంను పంపించేశారు. జగన్నాథ్‌రెడ్డి తనపై జరిగిన దాడిపై విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.నాపై జరిగిన దాడికి జిల్లా ఎస్పీ అదేవిదంగా డీఎస్పీలకు ఫిర్యాదు చేశానని సానుకూలంగా స్పందించారని అన్నారు. గుండాలు,

వర్కటం జగన్నాత్‌రెడ్డి కారుపై కర్రలు లేపిన దృశ్యం

రౌడీలతో దాడులు చేయిస్తూ మక్తల్ నియోజకవర్గంలో రోజు రోజుకు ఎమ్మెల్యే తన అవినీతిని పెంచుకుంటున్నారని సేవచేసే గుణం తనలో లేక చేసేవారిపై అనాలోచిత నిర్ణయం తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఎక్కడ తన అవినీతి బయటపడుతుందోనని దాడులకు పూనుకుంటున్నారని అది వారి పతనానికే పునాది అవుతుందని అన్నారు. ఇసుక, ఒండ్రు మట్టితో అక్రమగా సంపాదిస్తున్నారని వీటిపై త్వరలోనే ముఖ్యమంత్రికి, కెటిఆర్‌కు మంత్రులకు ఫిర్యాదు చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి దాపురించిందని నేను చేసే మంచి పనులకు రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుందనే అక్కస్సుతో నాపై దాడి చేయిస్తున్నారని దీనికి బాధ్యతగా వారిపై అధికారులు, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

విలేఖరులతో మాట్లాడుతున్న వర్కటం జనార్ధన్‌రెడ్డి దంపతులు

ఎస్‌పికి పిర్యాదు చేస్తున్న వర్కటం జనార్ధరెడ్డి దంపతులు

ఓటరు లిస్టులో తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలి..

ఇటిక్యాల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 18 ఏళ్లు నిండిన వారందరికి కొత్తగా ఓటుహక్కు నమోదును వారి విద్యార్హతల ధృవపత్రాల ఆధారంగా నమోదు చేయాలని అలాగే కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి పెళ్లిళ్లు అయిన మహిళలకు ఓటుహక్కు నమోదు చేసుకునే సమయంలో వారినుండి డిక్లరేషన్ తీసుకోవాలని స్పెషల్ సమ్మరి రివిజన్ ఎలక్టోరల్ అబ్జర్వర్ ఐఎఎస్ అధికారి భారతి లక్పతి నాయక్ తహసిల్దార్‌ను, సూపర్‌వైజర్‌లను, బిఎల్ఓలను ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో గల 7,8,9 పోలింగ్ బూతులను తనిఖీ చేసి ఇప్పటివరకు కొత్తగా ఓటరు నమోదు, చనిపోయిన వారిని తొలగింపులు, సవరణలో భాగంగా మార్పులు, చేర్పులు చేపట్టిన కార్యక్రమాన్ని ఆమె స్వయంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూత్‌ల వారిగా ఇప్పటివరకు ఫారం 6 ద్వారా కొత్తగా ఓటరు నమోదు 7 ద్వారా చనిపోయిన వారిని ఓట్ల తొలగింపు 8 ద్వారా పేరు అడ్రస్, ఇంటిపేరు వంటి మార్పులు చేసుకునేందుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వారిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఇంటి నంబర్ జీరోగా నమోదు చేసుకున్నట్లయితే వారికి ఎలాంటి పత్రం తీసుకుంటారని చనిపోయిన వారికి డెత్ సర్టిఫికెట్ ద్వారా కుటుంబ సభ్యుల అనుమతి తీసుకుని వారి ఓటును తొలగించే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు ఫామ్ 6,7,8 ద్వారా ఉన్న దరఖాస్తులను రికార్డుల ద్వారా నమోదు చేసుకోవాలని పూర్తి సమాచారాన్ని బిఎల్ఓలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పోలింగ్ బూతుల నంబర్లను బాగా కనిపించే విధంగా ఉండాలని ఆదేశించారు. అంతేకాక వల్లూరు గ్రామంలో 36,37 పోలింగ్ బూతులలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపుల ద్వారా అలాగే ఆన్‌లైన్ ద్వారా 18 ఏళ్లు నిండిన అలాగే చనిపోయిన వారి ఓటును తొలగింపు, సవరణ కోసం మార్పులు, చేర్పుల కోసం ఫామ్ 6,7,8ల ద్వారా బిఎల్ఓలు నమోదు

అధికారులతో మాట్లాడుతున్న ఐఎఎస్ అధికారి లక్పతి నాయక్

చేసుకున్న దరఖాస్తులను అలాగే వారు నిర్వహిస్తున్న రికార్డులను స్వయంగా స్పెషల్ సమ్మరి రివిజన్ ఎటక్టోరల్ అబ్జర్వర్ ఐఎఎస్ అధికారి లక్పతి నాయక్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఎన్ని పోలింగ్ బూతులు ఉన్నాయి, స్పెషల్ క్యాంపెయిన్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారా అని తహసిల్దార్ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. అంతేకాక కొండేరు, వల్లూరు గ్రామాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం వండి పెడుతున్నారని ఎంఈఓ రాజు, జిహెచ్ఎం రాజేశ్వర్‌రెడ్డిని అడిగారు. ఇదే కాక వల్లూరు గ్రామంలో గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారు ఓటుహక్కు నమోదు చేసుకున్నారా గ్రామంలో ఉన్న వారందరికి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకున్నారా అని గ్రామ సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుని గ్రామంలోని ఓటరు లిస్టుపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉంటుందని బిఎల్ఓలు ఆ దిశగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసిల్దార్ నందిని, సీనియర్ అసిస్టెంట్ అజిత్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు ప్రశాంత్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శోభ, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్‌చారి, ఆయా గ్రామాల బిఎల్ఓలు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో మ్యూజికల్ నైట్..

- ట్యాంక్‌బండ్‌పై గాయకుల సందడి.. - ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : ట్యాంక్ బండ్ సందడిగా మారింది. అద్భుతమైన లైటింగ్‌తో జిగేల్ జిగేల్‌మంటూ వెలుగులు విరజిమ్ముతున్నది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్ సస్పెన్షన్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన లైటింగ్ అందరినీ ఆకట్టుకున్నది. ప్రముఖ సింగర్ శ్రావణి భార్గవి టీం, ఆల్ రౌండర్ కిరణ్, డిల్లు బ్రదర్స్ లేజర్ ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నంసింహ, జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మల్లు నర్సింహారెడ్డి , గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి..

కలెక్టరేట్ ఎదుట కెసిఆర్ చిత్రపటం దహనం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : టిఎ స్‌పి ఎస్‌సి బోర్డును వెంటనే రద్దు చేయాలని బీఎస్పీ నాయకులు గద్వాల కలెక్టరేట్ ముట్టడి చేవారు.కలెక్టరేట్ గేటు ఎదుట కెసిఆర్ బొమ్మ దహనం చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పోలీసులు, బీఎస్పీ నాయకులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగింది. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీఎస్పీ నాయకులను పోలీసులు అరె స్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది.బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ టీఎస్ పిఎస్‌సి అపిషియల్ మొత్తం కమిషన్‌ను సత్వరమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డా.జనార్ధన్‌రెడ్డి మీకు ఏ మాత్రం నైతిక విలువలున్నా స్వచ్ఛందంగా వైదొలగి పోలీసులకు నిజం చెప్పాలన్నారు. నవంబర్‌లో జరగనున్న గ్రూప్ 2, మిగతా పరీక్షలన్ని కొత్త కమిషన్ హయాంలోనే జరగాలన్నారు. ఈ కమిషన్‌పై ప్రజలకు విశ్వాసం లేదని అన్నారు. జిఆర్ 1 కుంబకోణంలో తెలంగాణ ముఖ్యమంత్రి, కెటిఆర్ పాత్రను ఇప్పటికైనా వెలికి తీయాలన్నారు. గత గ్రూప్ 1 ప్రిలిమ్స్ టాపర్ ఎవరో ముఖ్యమంత్రి స్వయానా వెల్లడించాలన్నారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ, అలంపూర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు బోరెల్లి మహేష్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తిరుపాల్, అలంపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రవిచందర్, గద్వాల నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, గద్వాల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రకాష్, గద్వాల నియోజకవర్గ సెక్రెటరీ చింతరేవుల ముని, అలంపూర్ నియోజకవర్గం మహిళా కో కన్వీనర్ శోభగౌడ్, ఇటిక్యాల మండల అధ్యక్షులు యువ రాజ్,టీం ఎర్రవల్లి మండల అధ్యక్షులు పరశురాములు, టీం, రాజోలి మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, టీం శాంతి నగర్ పట్టణ అధ్యక్షులు చరణ్, బీఎస్పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీఎస్పీ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వానికి ఫీజులు పెంచడానికి ఉన్న దృష్టి..

పోస్టులు పెంచడంపై లేకపోవడం దురదృష్టకరం :జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : కొన్ని సంవత్సరాలుగా ఎప్పుడెప్పుడా అని వేచి చూస్తున్న అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంది. శాసన సభలో స్వయంగా 13వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కెసిఆర్ ప్రకటించారు.కాని ఇన్నాళ్ల తర్వాత కేవలం 5 వేల టీచర్ పోస్టులతో మిని డిఎస్సీని ప్రకటించడం అభ్యర్థులకు చేస్తున్న మోసమని డీఎస్సీ రాయబోయే అభ్య ర్థులు కుమిలిపోతున్నారు. కేవలం ఓట్లకోసం మాత్రమే ఈ మిని డీఎస్సీని వాడుకుంటున్నారు. మనం తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం కానీ రాష్ట్ర ప్రభుత్వం నీళ్లను కర్ణాటకకు నిధులను వారిసొంత లాభాల కోసం ఉపయోగించుకున్నది కనీసం నియామకాల ద్వారా అయినా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అనుకుంటే ఈ విధంగా తక్కువ పోస్టులు వేస్తూ అభ్యరులకు కన్నీరు మిగిల్చిందన్నారు. గతంలోఉన్న డీఎస్సీ ఫీజును ఐదు రెట్లు పెంచి 200లు ఉన్న దానిని 1000లు పెంచారని, అలాగే ఉన్న సిలబస్‌ను కూడా పెంచుతూ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. కొన్ని సంవత్సరాల నుంచి ఎలాగైనా ఉద్యోగం సాధించాలని ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు, కొత్త సిలబస్‌ను తీసుకొస్తూ ఈ విధమైన నిరాశ కలిగిస్తుందన్నారు. ఉన్న ఈ కాస్త సమయంలో అభ్యర్థులు ఏ విధంగా ప్రిపేర్ అవుతారని ఆలోచన కూడా చేయకుండా నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజులపై ఉన్న ధ్యాస అభ్యర్థుల పోస్టులపై లేకపోవడం దురదృష్టకరం అన్నారు.సిలబస్‌ను పెంచిన కూడా చదవుకోవడానికి కాలవ్యవధి లేకుండా దాదాపుగా 50 రోజుల్లోపూ పరీక్ష నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని నోటిఫికేషన్ రద్దుచేసి ఏదైతే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 13 వేల టీచర్ పోస్టులభర్తీని వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర గౌడసంఘం అధ్యక్షులు పిసిసి అధికార ప్